# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



### ❖ ధరణి ఉండాలె..



భీంపూర్, నవంబర్ 28 : మా కుటుంబానికి నాలుగెకరాల భూమి ఉన్నది. మా తాతలనాటి భూమి నా పేరిట వారంలనే విరాసత్ (వారసత్వం) పట్టా అయింది. కొత్త పాసుపుస్తకం ఇంటికే వచ్చింది. ఒక్కరూపాయి కూడా ఖర్చు కాలేదు. ఈ పాసుపుస్తకం.. మాకు పంటరుణాల కోసం మునుపటిలా బ్యాంకులల్ల కుదువ పెట్టే అవసరం రాలేదు. మా అటువంటి పేద రైతులకు భూముల విషయంల న్యాయం జరగాలంటే ఇట్ల ధరణి ఉండాల్సిందే. సీఎం కేసీఆర్ సారు వ్యవసాయంమీద శ్రద్ధ తీసుకునుడుతోనే మా చేండ్ల ఉన్న పాతబావిల నుంచి ఇపుడు 3 హెచ్‌పీ మోటారుతోని చక్కగా పంటలకు నీళ్లిచ్చుకుంటున్న. రెండు పంటలు తీస్తున్నము. ఇంతేగాక .. ముందు వ్యవసాయంల అప్పులే మిగలటంతో మా కొడుకులిద్దరు ఇతర రైతుల చేనులో కూడా పనిచేయాల్సి వచ్చేది.. ఇపుడు పంటలు మంచిగ ఉండటంతో అంతా వ్యవసాయమే చేస్తున్నం. నా కుమార్తె శిరీష పెండ్లి చేస్తే కళ్యాణలక్ష్మీ కూడా వచ్చింది. రైతుల బతుకులు బాగు చేస్తున్న కేసీఆర్ సారే మళ్రా ముఖ్యమంత్రి కావాలనని మా దేవుళ్లను మొక్కుతున్నం . కాంగ్రెస్ పెద్దలు .. రైతుబంధు ,కరెంటు వద్దంటున్న మాటలు మేము మతికిఉంచుకుంటున్నము. ఆరునూరైనా కారుదే విజయమని నమ్ముతున్నం .

**- మడావి గోవింద్‌రావ్, గిరిజన రైతు, భీంపూర్ మండలం**



### ❖ అరిగోస పడ్డం..

తాంసి, నవంబర్ 28 : కాంగ్రెస్ హయాంలో భూములు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే భయమేసేది. 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి పోవాల్సి వచ్చేది. ఒక్క రోజు పని అయ్యేది కాదు. పొలం పని వదిలి పెట్టి పోవాల్సి వచ్చేది. దీనికితోడు డబ్బులు, సమయం వృథా అయ్యేది. దళారులకు లంచం ఇస్తేగాని ఫైళ్లు ముందుకు కదిలేవి కావు. మ్యుటేషన్ కోసమైతే చెప్పులరిగేలా తిరగాల్సి వచ్చేది. కేసీఆర్ సర్కారు తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో మండల కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేస్తున్నరు. ఇప్పుడు మంచి సౌలత్ అయింది. కాంగ్రెస్ నాయకులు ధరణిని తీసేసి, భూమాత తీసుకొస్తమంటున్నరు. దీంతో పాత పద్ధతిలో అవస్థలు పడాల్సి వస్తది. కాంగ్రెస్ గెలిచేది లేదు. అధికారంలోకి వచ్చేది లేదు.

**- లింగంపల్లి రమేశ్, రైతు గిరిగాం, తాంసి మండలం**



### ❖ లో వోల్టేజీతో మోటర్లు కాలిపోయేవి..

భీంపూర్, నవంబర్ 28 : నాకు పెన్‌గంగ సరిహద్దున ఐదెకరాల భూమి ఉంది. గత కాంగ్రెస్ పాలనలో రెండెకరాలలోనే పంటలు తీసేవాడిని. మిగతా మూడెకరాలు బీడుగా ఉంచేవాడిని. కరెంటు సక్కగా లేకపోయేది. పగలు మూడు, రాత్రిళ్లు నాలుగు గంటలు కరెంటుండేది. లో ఓల్టేజీతో మోటర్లు నీటిని ఎత్తుకోక పోయేవి. మడులు పూర్తిగా తడకపోయేవి. దిగుబడి కూడా తగ్గేది. మోటార్లు కాలిపోతే వేల రూపాయలు ఖర్చు అయ్యేటివి. సీఎం కేసీఆర్ సారు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుండడంతో మూడెకరాల్లో పత్తి అంతర పంటగా కంది.. మరో రెండెకరాల్లో మిర్చి సాగు చేస్తున్నా. రందీ లేకుండా వ్యవసాయం చేసుకుంటున్నం. ఈ ఎలక్షన్స్ రాంగనే కాంగ్రెస్ నాయకులు ఆగం ఆగం చేస్తున్నరు. 24 గంటల కరెంటుకు బదులు మూడు గంటలే ఇస్తమంటున్నరు. మళ్లీ పాత పద్ధతిలోనే రెండెకరాల్లో పంటలు సాగు చేసుకోవాల్సి వస్తదేమో.

**- తూడి దత్తు, రైతు, గుబిడి, భీంపూర్ మండలం**



### ❖ కాంగ్రెస్ వస్తే రైతులకు కష్టాలే..

తాంసి, నవంబర్ 28 : అధికారంలోకి రావాలని అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను వంచించాలని చూస్తున్నది. మొన్నటివరకు కౌలు రైతులు, భూ యజమానులకు రైతుబంధు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చారు. ఇద్దరిలో ఒక్కరికే రైతు బంధు ఇస్తామని చెప్పడం దారుణం. అధికారంలోకి రాక ముందే ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. కాంగ్రెస్తో ప్రజలకు మళ్లీ పాత రోజులే వస్తాయి. కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలి. నా ఓటు రైతన్నలకు మద్దతుగా ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే.

**- కే సత్యనారాయణ, రైతు, తలమడుగు**



### ❖ ఊళ్లు ఆగమైతయ్..

సొనాల, నవంబర్ 28 : కాంగ్రెసోళ్లను నమ్మితే ఊళ్లు ఆగమైతయ్. మునుపటి రోజులు మళ్లా వస్తయ్. కరెంటు కోతలు, సాగు నీటి కష్టాలు మొదలైతయ్. తెలంగాణ సర్కారు తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులందరికి మేలు జరుగుతుంది. భూములు అమ్మిన, కొన్న వారికి ఎలాంటి ఇబ్బందులు ఉంటలేవు. తొందరగా రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా ధరణి అందరికీ అందుబాటులో ఉంది. కాంగ్రెస్ వచ్చేది లేదు, సచ్చేది లేదు గానీ ధరణి తీసేసి ఇంకేదో తెస్తదట. తీసుకొచ్చేది భూమాత కాదు, భూమాయ చేసి ముంచేటట్టున్నరు. అందుకే కాంగ్రెసోళ్లను నమ్మేదే లేదు. అందుకే కేసీఆర్ సార్‌కే మా మద్దతు.

**- మస్కరి రాజు, రైతు, సొనాల**

## భూములు బీళ్లుగా మారుతయ్

### కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలుపడ్డం

- ఎవుసమంటే భయపడేలా చేసిన్రు
- కరెంటియ్యక నరకం చూపిన్రు
- ఆ పార్టీ నాయకుల తీరుపై రైతుల గరం..

**'కాంగ్రెసోళ్లు చెబుతున్న మూడు గంటల కరెంట్‌తో ఎవుసం చేయలేం. వారి మాటలు నమ్మితే భూములు బీడు పెట్టుకోవాల్సిందే. అప్పట్ల కాంగ్రెస్ పాలనలో అష్టకష్టాలు పడ్డాం. ఎవుసం చేయడమంటేనే భయపడేలా చేసిన్రు. కరెంటియ్యక, నీళ్లియ్యక నరకం చూపిన్రు. ఎరువుల కోసం షాపుల కాడ తెల్లవార్లూ లైన్ కట్టుకొని నిలబడేవాళ్లం. పోలీసులను పెట్టి కొట్టిపిచ్చిన్రు. అప్పసొప్ప చేసి అష్టకష్టాలు పడి పంట పండిస్తే సక్కగ కొనేటోళ్లు కూడా ఉండకున్రి. ధర కూడా అంతంత మాత్రమే ఇస్తున్రి. ఇప్పడేమో రైతుల బాధలన్నీ పోయినయి. 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇస్తున్నరు. చెరువులు, కంటలు, కాలువలు యాడ చూసినా నీళ్లే పారుతున్నయ్. బోర్లల్ల కూడా నీళ్లు బాగా ఊరుతున్నయ్. అప్పడు పట్టించుకోని కాంగ్రెసోళ్లు ఇప్పుడెట్లా పట్టించుకుంటరు. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయం. వారిని దగ్గరికి రానియ్యం..' అని రైతులు స్పష్టం చేస్తున్నారు.**

### ❖ దళారుల రాజ్యం వస్తది..



బజార్‌హత్నూర్, నవంబర్ 28 : సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లక్షలాది మంది రైతుల భూములకు భద్రత కల్పించింది. రూపాయి ఖర్చు లేకుండా పట్టాదారు పాసు పుస్తకం ఇంటికొచ్చింది. కాంగ్రెస్ కాలంలో భూమి పట్టా కావాలంటే అధికారులు లంచం ఇచ్చుకోవాల్సి వచ్చేది. ధరణి రాకతో దళారుల బెడద లేకుండా పోయింది. భూమి కొన్న ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకున్న మరుసటి రోజే తహసీల్ కార్యాలయంలో పేరున భూమి రిజిస్ట్రేషన్ అవుతున్నది. లేకపోతే ఎన్ని చోట్ల తిరుగుడు, ఎంతమందిని కలుసుడో. కష్టాలు మొత్తం తీర్చిండు మన సీఎం కేసీఆర్ సారు. ఇంత మంచి సౌలతు కల్పించిన కేసీఆర్ ప్రభుత్వనికే మా మద్దతు.

**- పడిపెల్లి హరికృష్ణ, యువ రైతు**

### ❖ ఏండ్ల తరబడి తిరిగినా రిజిస్ట్రేషన్ కాకపోయేది..



బజార్‌హత్నూర్, నవంబర్ 28 : కాంగ్రెస్ నాయకులు దళారుల రాజ్యం తీసుకొచ్చేందుకు ధరణి పోర్టల్‌ను తీసేస్తమంటున్నరు. అదే జరిగితే రైతుల బతుకులు మళ్లీ అంధకారంలోకి వెళ్తాయి. ధరణి వచ్చిన తరువాత రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగే పని తప్పింది. గతంలో ఎకరం పొలం కొన్నా రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగినా కాపోయేది. డబ్బులు ఇస్తే తొందరగా చేసేవారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పట్వారీతో పనిలేకుండా, ఖర్చులు, శ్రమ లేకుండా ఒక్కరోజే పట్టాదారు పాసుబుక్ తీసుకుంటున్నాం. ఇదంతా కేసీఆర్ క్రెడిటే. కాంగ్రెస్ నాయకులు వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. మా మద్దతు బీఆర్ఎస్‌కే ఉంటది.

**- దనగరి గణేశ్, రైతు**

### ❖ గట్లయితే కొట్టుకసచ్చుడే..



తాంసి, నవంబర్ 28 : కాంగ్రెసోళ్లు కౌలు చట్టం తెచ్చి కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తమని చెబుతున్నరు. గట్లెట్లా ఇస్తరు. కౌలు చట్టం వస్తే పట్టాదారుడికి, కౌలు రైతులకు మధ్య గొడవలు కావా.. భూ సమస్యలు తలెత్తి కొట్టుక సచ్చుడే అయితది. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చేందుకు పూటకో మాట మాట్లాడుతూ గందరగోళం సృష్టిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే ఆ పార్టీ మ్యానిఫెస్టోలోని హామీలన్నీ బూటకమేనని తెలుస్తున్నది. ఇలాంటి నాయకులు అధికారంలోకి వస్తే రైతులకు అంధకారమే. బీఆర్ఎస్‌తోనే ప్రజలకు భరోసా.. నా ఓటు ఆ పార్టీకే.

**- అండె యాదగిరి, రైతు, పొన్నారి, తాంసి మండలం**